## తాండ్రలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ లబ్ధిదారులకు కార్డులు అందజేసిన కూచాడి శ్రీహరిరావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 20: నిర్మల్ జిల్లా:మామడ మండలంలోని తాండ్ర గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాపాలనను కొనసాగిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ సరుకులు సులభంగా అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు వీలు కలుగుతుందని శ్రీహరిరావు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

ప్రజల సంక్షేమం, పేద కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి గారు, తాండ్ర గ్రామ సర్పంచ్ కస్తూరి భాస్కర్ తాండ్ర ఉప సర్పంచ్ రాథోడ్ సూషేన్ ,గయద్ పల్లి గ్రామ సర్పంచ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాథోడ్ సంతోష్ మొండిగుట్ట గ్రామ సర్పంచ్ భీమేష్ వస్తాపూర్ సర్పంచ్ భూమారెడ్డి,బురుగుపల్లి సర్పంచి భూమన్న,గొండుగూడ సర్పంచు భీంరావు, మాజీ ఎంపీపీ జైసింగ్,మాజీ ఎంపీటీసీ అన్వర్ కిష్ణావుపేట్ సర్పంచ్ రాథోడ్ వసంత్,పొన్కల్ గంగారెడ్డి,కైరి రాకేష్ గౌడ్,బాదావత్ రమేష్,సాయగౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు యువత, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## నిర్మల్ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన గణేశ్ విగ్రహాలను దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 20 నిర్మల్: నిర్మల్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక విగ్రహాలను బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ నగరంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో కొలువుదీరిన కర్ర గణపతిని, అలాగే స్వర్ణకారుల సంఘం వారి ఆహ్వానం మేరకు గాంధీ చౌక్‌లో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అదేవిధంగా ఇండియన్ ఆర్మీ నిర్మల్ సైనిక్ అచీవర్స్, గాంధీ చౌక్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాన్ని, నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ విగ్రహాన్ని కూడా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, నిర్మల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రామనాథ్, జమాల్, మెడిసెమ్మ రాజు, కౌన్సిలర్లు గంజి రాజు, జీంక సురేందర్ , శ్రీరామోజీ నరేష్, శశాంక్, అర్జున్, సాత్విక్, సూరజ్ నాయక్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి,ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ కందుల హరీష్ మరియు సరికెల గంగన్న (మాజీ ఎంపీపీ,) అలాగే బీజేపీ నాయకులు పొన్నం నారాయణ గౌడ్ గిల్లి విజయ్, ఆయా సంఘాల ప్రతినిధులు నిర్వాహకులు బీజేపీ నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వెలిసిన వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం పుల్కం రాజు మాట్లాడుతూ.. ఎల్లుండి జరగనున్న వినాయక నిమజ్జనం సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు మున్సిపల్ మరియు పోలీస్ శాఖలు సూచించిన నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పరస్పరం సహకరించుకుంటూ శోభాయాత్రను, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## బజరంగ్ దళ్ గణనాథునికి ప్రత్యేక పూజలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించిన వనరిగారి అనిల్ అభిషిత్ భార్గవ్ పటేల్

నర్సాపూర్ (వాయిస్ టుడే) : బజరంగ్దళ్ విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హత్నూర మండల పరిధిలోని సాధుల నగర్ గ్రామంలో ఆదివారం నాడు బజరంగ్దళ్ విగ్నేశ్వరుని వద్ద అభిషిత్ భార్గవ్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించిన వనరి గారి నర్సింలు కిష్టమ్మ వనరి గారి భూమిక అనిల్ అభిషిత్ భార్గవ్ పటేల్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సదుల నగర్ మాజీ గ్రామపంచాయతీ సభ్యులు వనరి గారి వీరేశం వినాయకుని భక్తులు వనరి గారి నర్సింలు వనరి గారి ప్రభు బజరంగ్దళ్ విగ్నేశ్వరుని భక్తులు వినాయక కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.




## సేవా భారతి ఆధ్వర్యంలో ఉత్సాహంగా 10 కి,5 కే రన్

మంచిర్యాల,సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): సేవా భారతి ఆధ్వర్యంలో ఎర్రబెల్లి రఘునాథ్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సహకారంతో టెన్ కే మరియు 5కే రన్ లో భాగంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ఉద్యోగులు, డాక్టర్లు,న్యాయవాదులు,పోలీసులు, హాస్పిటల్ సిబ్బంది,యువకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఆరోగ్యం కోసం కొద్దిపాటి నడక వ్యాయామం శారీరక శ్రమ అవసరమంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కరే లచ్చన్న,న్యాయవాది కొట్టే నటేశ్వర్ బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## కూచిపూడి అభినయంతో ఆకట్టుకున్న సాయి నందిని

భద్రాచలం, సెప్టెంబర్ 20 : భద్రాచలం పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ లో శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో 176 వ జాతీయ ద్విశతాధిక కవి సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిద్దేంద్ర నృత్య కళాభారతి గురువు అయినటువంటి గుమ్మలూరి జయప్రద శిక్షణలో గుమ్మలూరి సాయి నందిని

" ముద్దుగారే యశోదా "...

అనే కీర్తనకు తన కూచిపూడి అభినయంతో సభికులను ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారి బీ రాహుల్ ప్రసంగించారు. తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తాళ్లూరి పంచాక్షరయ్య, పాల్ రాజ్ ఇంజినీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి సాయిరాం, జకరయ్య, శ్రీశ్రీ కళా వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ తోటమళ్ళ సురేష్, నెహ్రూకప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి, శ్రీ శ్రీ కళా వేదిక గౌరవ సలహాదారులు యర్రంశెట్టి పూర్ణిమ పాల్గొన్నారు.



## చిరాగాపల్లిలో గణేష్ పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

### గణనాథుడిని దర్శించుకున్న డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ వాయిస్ టుడే సెప్టెంబర్ 20: జహీరాబాద్ మండలంలోని చిరాగాపల్లి గ్రామంలో నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొని విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు. నరసింహారెడ్డి , సీడీసీ చైర్మన్ మోబిన్, కౌన్సిలర్లు అరుణ్ రంగా, అరుణ్, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నిజాం, నాగిరెడ్డి, మోయిస్, అశ్విన్ పాటిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రహా అవిష్కరణలో మహోత్సవలు వారోత్సవాలు

### నేడు మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం



మక్తల్ సెప్టెంబర్ 20 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.స్వామి వివేకానంద చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహ వ్యవస్థాపక కమిటీ మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు మఖ్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వివేకానంద విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యులు వివిధ క్షేత్రాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మక్తల్ మండల నూతన ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా మామిళ్ల పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శిగా రాజు పెయింటర్**

**అభినందించిన సలహాదారులు అంజన్ ప్రసాద్, దేవసూగురు సురేందర్, బాల్ రాజ్**



మక్తల్ సెప్టెంబర్ 20 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండల నూతన ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కమిటీని ఆదివారం సీనియర్ జర్నలిస్టులు, సలహాదారులు అంజన్ ప్రసాద్ (దిశ), దేవసూగూరు సురేందర్ ( ఆంధ్ర జ్యోతి), మద్వార్ బాల్ రాజ్ (సాక్షి ) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) అధ్యక్షులుగా మామిళ్ళ పృథ్వీరాజ్ (సత్యవార్త పత్రిక) , ప్రధాన కార్యదర్శిగా రాజు పెయింటర్ (తెలుగు ప్రభ), గౌరవ అధ్యక్షులుగా ఎల్లారెడ్డి(వెలుగు)ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సురేష్ గౌడ్(మన తెలంగాణ), రఘు (వార్త) కోశాధికారిగా గోవింద్ (సూర్య), కార్యదర్శులుగా ప్రదీప్ (జనం సాక్షి), సి. సురేష్( ప్రజా పక్షం), కర్నె బాల్ రాజ్ (నవ తెలంగాణ), హరిక్రిష్ణ (విజన్ ఆంధ్ర) ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యులుగా నూర్ పాషా(నినాదం) కార్తీక్ (ప్రజా దర్బార్), వెంకట్ రెడ్డి (ప్రజా లక్ష్యం)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన ఐక్యత కోసం నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు. ఎన్నికైన అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## గణనాథుని సేవలో క్రాంతి గణేష్ మండలి ఘనంగా అన్నదాన కార్యక్రమం

### వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహిరాబాద్ సెప్టెంబర్20 (వాయిస్ టుడే) : జహీరాబాద్ పట్టణంలోని 31వ వార్డు, శ్రీరాం వీధిలో కొలువైన క్రాంతి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తులకు స్వయంగా అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ గణనాథుని దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మండలి నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**